క్రీడలతోనే మానసికోల్లాసం : ఎమ్మెల్యే

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 28 : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బాలికల హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడాపోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాల బాలికలకు మంచి చదువుతోపాటు, ఆటల పోటీల్లో కూడా అనేక రంగాల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఆటల పోటీల్లో గెలుపు, ఓటములు సమానమని, గెలుపు మరో గెలుపునకు, ఓటమి మళ్లీ తిరిగి గెలవడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

వేంసూరు, ఆగస్టు 28 : వేంసూరు రైతువేదికలో మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్‌ఫండ్‌కు సంబంధించి రూ.27,82,000 విలువ గల 81 చెక్కులు, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్‌కు సంబంధించి రూ.50,50,800 విలువ గల 50 చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఆర్డీవో రాజేంద్రగౌడ్, తహసీల్దార్ ఎం.ఎ.రాజు, ఎంపీడీవో రమాదేవి, ఆర్ఐ చిరంజీవి, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, వెంకటఅప్పారావు, చంద్రశేఖర్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 28 : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే రాగమయి పంపిణీ చేశారు. మొత్తం 106 మంది లబ్ధిదారులకు రూ.31,94,000 విలువ గల చెక్కులను అందజేశారు. అదేవిధంగా మండలంలోని కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ 91మంది లబ్ధిదారులకు రూ.92,10,556 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ర్యాలీ నిర్వహిస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 28 : ఎన్నికల సమయంలో ఇచ్చిన మినిమం టైం స్కేల్ హామీని తక్షణమే అమలు చేయాలని ఖమ్మంజిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా డిమాండ్ చేశారు. ఖమ్మం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద జిల్లాలోని విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగుల జేఏసీ సంఘం ఆధ్వర్యంలో సుమారు 300 మంది బుధవారం ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. దీక్షకు పీఆర్టీయూ, యూటీఎఫ్, టీపీటీఎఫ్ సంఘాలు మద్దతు తెలిపాయి. సమగ్రశిక్ష జేఏసీ రాష్ట్ర, నాయకులు భట్టు చందూలాల్, సాంబశివరావు, అనిల్, మల్లికార్జున్, విజయలక్ష్మి, ఇస్మాయిల్, వీరన్న, అశోక్, భగవాన్, తిరపయ్య, లచ్చిరామ్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ నూర్జహాన్** W/o **ఉస్మాన్**, **వయస్సు** : 45సం॥లు, **వృత్తి:** గృహిణి, **నివాసం** : ఇ.నెం.3-117, పుల్లయ్యబంజర్ రోడ్, కల్లూరు గ్రామం మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా కల్లూరు రెవిన్యూ మండల పరిధిలోని, కల్లూరు గ్రామపంచాయితీ ఏరియాలోని కల్లూరు రెవిన్యూ రికార్డు దాఖలా పుల్లయ్యబంజర పోవు రోడ్డు నందు విస్తీర్ణము :116.1 చ॥గజముల స్థలము లేదా 97.07 చ॥మీటర్లు, **డాక్యుమెంట్ నెం. : 1255/2024**,నివేశన స్థలము మరియు దానిలో గల ఇంటి నెం.3-121/1 (Assessment No. 5785) నెంబరు గల ఆర్‌సీసీ బిల్డింగ్ వైశాల్యం : 418.5 చ॥అ॥ గల స్థిరాస్తినమ హద్దులు :**తూర్పు** : పుల్లయ్య బంజర పోవు రోడ్డు, **పడమర** : షేక్ లాలమియా గారి స్థలము, **ఉత్తరం:** షేక్ లాలమియా గారి ఇల్లు, **దక్షిణము** : షేక్ అక్బర్ గారి రేకుల ఇల్లు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

శ్రీశైలం వర్ధంతి

కొణిజర్ల, ఆగస్టు 28 : మండలంలోని రామనర్సయ్యనగర్‌లో సీపీఐ(ఎంఎల్) నాయకుడు పొట్లపల్లి శ్రీశైలం మూడవ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జిల్లా సెక్రటేరియట్ సభ్యులు బజ్జూరి వెంకటరామిరెడ్డి, కోల లక్ష్మీనారాయణ, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు విప్లవకుమార్, ఖాసీం శ్రీశైలం సేవలను కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఐ.వెంకన్న, శీలం సుదర్శన్, బానోత్ కిషన్, ఆరెంపుల నాగేశ్వరరావు, పఠాన్ ఖాసీం ఖాన్, దసురు, సీతమ్మ, గడ్డం మహేశ్ పాల్గొన్నారు.

SAI SPURTHI INSTITUTE OF TECHNOLOGY
B.Gangaram , Sathupally – 507 303, Khammam Dist., T.G.
Mobile Nos. 9963084558, 8688779999
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH & Recognised by Govt. of Telangana)

1st B.TECH. SPOT ADMISSIONS 2024-25
Few left-over seats are available in the Branches as follows :

EEE	ECE	CSE	CSM	AID	MECH

Eligible candidates can apply from **30.08.2024 to 01.09.2024** in college office by 5PM. The Spot Admissions will be conducted on **02.09.2024** attend with all original certificates.
Selected candidates have to pay the Tuition Fee of Rs.70,000/-. The seats will be filled as per the guidelines and norms of Convenor, TGEAPCET-2024 and Govt.of Telangana.
PRINCIPAL

PRIYADARSHINI INSTITUTE OF SCIENCE & TECHNOLOGY FOR WOMEN
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU, Hyd)
Saiprabath Nagar, Peddathanda, Khammam (R), KHAMMAM-3.
Cell : **92466 25050**, E-mail : priw.kmm@gmail.com
SPOT ADMISSIONS
into I-year B.Tech on or before 02-09-2024, at 10-30 am
Applications are invited for leftover seats in **I-year B.Tech (CSE, CSM, AID, ECE)** branches for the year 2024-25.
The vacancies are filled with those qualified in **TGEAPCET-2024**/Not qualified and possessing **45%** marks in group subjects in respect of other than **SC/ST/BC's** and **40%** marks in group subjects in respect of **SC/ST/BC's.** Eligible candidates must bring all the original certificates along with three sets of xerox copies, 8 passport size photographs and prescribed tuition fee and special fee etc., in accordance with relevant orders from convenor, **TGEAPCET-2024.**
Note : Fee reimbursement is not applicable for Spot Admissions.
Sd/- PRINCIPAL

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పకడ్బందీగా కుటుంబ నిర్ధారణ సర్వే

అర్హులకు రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వానికి నివేదిస్తాం
రేషన్ కార్డులు లేని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం
గ్రామాల్లో రుణమాఫీ సర్వే పరిశీలనలో ఏడీఏలు, ఏవోలు

కూసుమంచి : సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ సరిత

ఖమ్మం రూరల్/ చింతకాని/ కూసుమంచి/ ముదిగొండ/ మధిర రూరల్, ఆగస్టు 28: రూ.2 లక్షల్లోపు రుణమాఫీ కాని రైతుల కుటుంబ నిర్ధారణ కోసం చేపట్టిన సర్వేను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని ఏడీఏలు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న సర్వేలో భాగంగాలో బుధవారం ఆయా మండలాల్లో వారు క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయా సర్వేలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని, వారికి రుణమాఫీ వర్తంచేలా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. అలాగే, రేషన్‌కార్డు లేని కారణంగా రుణమాఫీ జరగని వారిని గుర్తించి వారి నుంచి కూడా దరఖాస్తులు తీసుకుంటున్నట్లు చెప్పారు. చింతకాని, కూసుమంచి, ముదిగొండ మండలాల్లో ఏడీఏలు కొంగర వెంకటేశ్వరరావు, సరిత, విజయ్‌చంద్ర పర్యటించారు. ఏవోలు, ఏఈవోలు కూడా ఇందులో భాగస్వాములయ్యారు. ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల గ్రామంలో తొలిరోజు బుధవారం 94 కుటుంబాల వివరాలను పరిశీలించి ఆన్‌లైన్‌లో పొందుపర్చారు. కూసుమంచి మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో వచ్చే నెల 25 వరకూ గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కారేపల్లి, ఆగస్టు 28 : రేషన్‌కార్డు లేకుండా రైతురుణ మాఫీ అందని కుటుంబ సభ్యుల నిర్ధారణ సమోదును మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఏవో అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది మాణికార్యం రెవెన్యూ పరిధిలో గల రైతుల ఇంటికి వెళ్లి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 16రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు.

వేంసూరు, ఆగస్టు 28 : ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీపై రాని రైతులను గ్రామాల వారీగా కుటుంబ నిర్ధారణ సర్వే ద్వారా ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందని ఏవో పీ.రామ్మోహన్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లింగపాలెం, ఎర్రగుంటపాడు గ్రామాల్లో కుటుంబ నిర్ధారణ సర్వే నిర్వహించామన్నారు. సర్వేలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటు నమోదు చేయాలి

ఓటు నమోదును పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్రగౌడ్

వేంసూరు, ఆగస్టు 28 : గ్రామాల్లో ఓటు నమోదు ప్రక్రియ ఇంటింటి సర్వే బీఎల్‌వోలు, సూపర్ వైజర్లు పారదర్శకంగా చేయాలని ఆర్డీవో రాజేంద్రగౌడ్ సూచించారు. బుధవారం మండలంలోని కందుకూరు పంచాయతీలో సర్వే ప్రక్రియ విధానాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం కల్లూరుగూడెంలో నిర్మించనున్న పామాయిల్ ఫ్యాక్టరీ స్థలాన్ని సందర్శించి తహసీల్దార్ ఎం.ఎ.రాజు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్ఐ చిరంజీవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింట సర్వే..

కారేపల్లి, ఆగస్టు 28 : బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణపై ఇంటింటి సర్వేను బుధవారం తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్ పరిశీలించారు. లావుడ్యాతండాలో బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఓటరు జాబితా ఆధారంగా ఇంటింటి సర్వే జరుగుతున్నట్లు తెలిపారు. శాశ్వతంగా వలస, మరణించిన వారి పేర్లను జాబితాను తొలగించడం జరుగుతుందని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత


సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మేయర్ నీరజ

ఖమ్మం, ఆగస్టు 28 : ఖమ్మం నగరంలోని 19, 40వ డివిజన్లలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మేయర్ పునుకొల్లు నీరజ బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలు వైద్యం చేయించుకున్నాక అయిన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ప్రభుత్వం పేదలకు అందించడం చాలా సంతోషమన్నారు. కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, నాయకులు ఖాదర్‌బాబా, భాస్కరరావు, బాలు, పాషా, వెంకటేష్, డివిజన్ ప్రెసిడెంట్ అబ్దుల్ అహద్, వర్కింగ్ ప్రెసిడెంట్ రియాజ్, మైనారిటీ ప్రెసిడెంట్ అబ్బాస్ బైగా, డివిజన్ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ సన, అబ్దుల్ రెహమాన్, అజీమ్, గోపి, జావిద్, యాసీన్, హలీమా, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మేయర్ నీరజ బుధవారం ప్రారంభించారు. ప్రజలు, సిబ్బంది క్యాంటీన్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, మెప్మా పీడీ మహేందర్, డీఎంసీ సుజాత, టీఎంసీ సుజాత, ఏడీ ఎంసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మధిర డీసీఎంఎస్ స్థలంలో అక్రమ నిర్మాణం

ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

అక్రమంగా నిర్మించిన స్థలాన్ని పరిశీలిస్తున్న డీసీఎంఎస్ అధికారులు

మధిర, ఆగస్టు 28: మధిర పట్టణంలో డీసీఎంఎస్ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన అంశంపై డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ కే.సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మధిర పట్టణ ఎస్సై సంధ్య బుధవారం తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. మధిర పట్టణంలో డీసీఎంఎస్‌కు 1,888 గజాల స్థలం ఉంది. దానిలో 333 గజాలు ప్రభుత్వ స్థలమనుకొని అప్పటి అధికారులు గతంలోనే పాత రూరల్ పోలీస్‌స్టేషన్‌ను నిర్మించారు. తరువాత కొత్తగా పోలీస్‌స్టేషన్ మంజూరు కావడంతో ఆ పోలీస్‌స్టేషన్ నుంచి పోలీసు అధికారులు వెళ్లిపోయారు. అయితే, అదే డీసీఎంఎస్‌కు ఉన్న 1,888 గజాల స్థలంలో 1,484 గజాలను వీరంశెట్టి కాళేశ్వరరావు, పూసపాటి ఉమామహేశ్వరరావు, మందడపు రామారావులకు డీసీఎంఎస్ గతంలోనే విక్రయించి రిజిస్ట్రేషన్ చేసింది. అయితే తమకు ఇంకా 71 గజాల స్థలం వస్తుందంటూ వారు కోర్టును ఆశ్రయించారు. అయితే సర్వే చేశాక ఆ స్థలాన్ని అప్పగిస్తామంటూ డీసీఎంఎస్ వారికి తెలిపింది. కానీ వారు అప్పటి వరకూ ఆగకుండా డీసీఎంఎస్‌కు చెందిన మరికొంత స్థలాన్ని ఆక్రమించారు. పాత పోలీస్‌స్టేషన్ ముందు భాగాన తమ స్థలం ఉందంటూ అనుమతి లేకుండా 71 గజాల్లో నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ సందీప్, అధికారులు.. నిర్మాణ ప్రదేశాలను పరిశీలించారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన ఆ ముగ్గురిపై మధిర పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంధ్య తెలిపారు.

పది నాణెంపై అవగాహన

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 28 : పది రూపాయల నాణెంపై యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. బ్యాంకు రీజనల్ హెడ్ హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.10 నాణేలు చెల్లుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరకాల వాణిజ్య, వ్యాపార లావాదేవీల్లో వినియోగించుకోవచ్చని సూచించారు. యూనియన్ బ్యాంకు బ్రాంచీల్లో నాణేలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు సర్వేష్, సుధాకర్, ఆయా బ్రాంచీల మేనేజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సాగర్ ఎడమకాల్వ హెడ్ రెగ్యులేటర్ షటర్స్ బిగించాలి

వైరాటౌన్, ఆగస్టు 28 : నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఏన్కూరు హెడ్ రెగ్యులేటర్ షటర్స్‌ను వెంటనే బిగించి తల్లాడ, ఏన్కూరు, కొణిజర్ల మండలాల్లో సాగు భూములకు సాగర్ జలాలు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం ఏన్కూరు హెడ్ రెగ్యులేటర్ మరమ్మతుల పేరుతో గతంలో ఉన్న రెగ్యులేటర్ షటర్స్ తొలగించడం వలన సాగర్ కాల్వ హెడ్ పెరగకపోవడంతో సిరిపురం, నూకలంపాడు, ఆరికాయలపాడు మేజర్లకు సాగునీరు అందంలేదన్నారు. మరమ్మతులు వెంటనే పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో చింతనిప్పు చలపతిరావు, దొంతిబోయిన నాగేశ్వరరావు, భూక్యా లక్ష్మా, గుడ్లు వెంకటేశ్వరరావు, మూడు లక్ష్మా, ధర్మసోతు రాందాస్, సుధా వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో 'నారాయణ' ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 28: ప్రజ్ఞా వికాస్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో నగరంలోని తెలంగాణ నారాయణ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని డైరెక్టర్ గన్నవరపు చంద్రశేఖర్‌రావు తెలిపారు. పాఠశాల విద్యార్థిని తెన్నలి సుచిత్ర జిల్లాస్థాయిలో మొదటిస్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థినిని డైరెక్టర్ కొదుమూర్ నాగపవన్, ప్రిన్సిపాల్ వర్మ, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.

ఆధ్యాత్మిక ఆశ్రమ నిర్మాణానికి భూమిపూజ

ఎర్రుపాలెం, ఆగస్టు 28: మండలంలోని జమలాపురం ఆలయానికి దగ్గరలో కండ్రిక గ్రామ శివారులో శ్రీమహాకామేశ్వరి ఆధ్యాత్మిక ఆశ్రమ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. దీనిలో భాగంగా శంకుస్థాపన, గణపతిపూజ, నవగ్రహ ఆరాధన, వాస్తుహోమం నిర్వహించారు. జమలాపురం వంటి ఆధ్యాత్మిక దివ్యక్షేత్రానికి దగ్గరలో దైవాశ్రమం నిర్మాణం చేపట్టడం సంతోషకరంగా ఉందని శ్రీమహాకామేశ్వరి ఆధ్యాత్మిక ట్రస్టు చైర్మన్ సరికొండ శంకర్‌రాజు తెలిపారు.

'పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత'

మధిర రూరల్, ఆగస్టు 28: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ అన్నారు. అందుకని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యాన్ని నిర్మూలించాలని సూచించారు. ఖమ్మంలోని ఖమ్మంపాడు గ్రామంలో బుధవారం పర్యటించిన ఆయన.. సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఉపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డికి సన్మానం

తిరుమలాయపాలెం, ఆగస్టు 28: తిరుమలాయపాలెం జడ్పీహెచ్‌ఎస్‌లో బయాలజీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన పీ.ప్రభాకర్‌రెడ్డిని పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం సన్మానించారు. తిరుమలాయపాలెం హైస్కూల్‌కు వెళ్లి పుష్కుగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

హస్నాబాద్‌లో పారిశుధ్య పనుల పరిశీలన

తిరుమలాయపాలెం, ఆగస్టు 28: మండలంలోని హస్నాబాద్‌లో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను ఎంపీడీవో సిలార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లిన ఆయన.. నీటి తొట్లలో నిల్వ ఉన్న నీటిని తొలిగింపజేశారు. పారిశుధ్యం, పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. దోమల నివారణ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 28: నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో బుధవారం ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సంఘం జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానానికి విద్యార్థులు ఉద్యమించాలన్నారు. జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, రాకేష్, సునీల్, రోహిత్ పాల్గొన్నారు.

కొత్త ఓటర్ల నమోదు చేపట్టాలి: తహసీల్దార్

తిరుమలాయపాలెం, ఆగస్టు 28: వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే యువతీ యువకులను గుర్తించి వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయించాలని తహసీల్దార్ రామకృష్ణ సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మండలస్థాయి బీఎల్‌వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితాల్లో వేర్వేరు వార్డుల్లో ఉన్న కుటుంబ సభ్యులను వారు నివాసముంటున్న వార్డుల్లో చేర్చాలని ఆదేశించారు. ఎంపీడీవో సిలార్ తదితరులు పాల్గొన్నారు.

మోరీలన్నారు.. రోడ్డు తవ్వారు.. వదిలేశారు

మోరీల కోసం రోడ్డుపై గోతులు తీసి వదిలేసిన దృశ్యం

మధిర, ఆగస్టు 28: మోరీల నిర్మాణం కోసం ఓ కాంట్రాక్టర్ రోడ్డును తవ్వి నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఘటన మధిరలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మధిర మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్‌కాలనీ, ముస్లిం కాలనీల్లో రోడ్డు నిర్మాణంలో భాగంగా మోరీలు వేసేందుకు ఓ కాంట్రాక్టర్ రోడ్డును పగులగొట్టాడు. పొక్లెయిన్‌తో పెద్దపెద్ద గోతులు తీయించాడు. ఆ తరువాత వాటిని వదిలేశారు. అయితే ఆ ప్రాంతంలో కనీసం నడిచేందుకు కూడా వీలులేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

నేటి నుంచి రుణమాఫీ గ్రామసభలు

పెనుబల్లి, ఆగస్టు 28 : రూ.2 లక్షల రుణమాఫీ, రేషన్‌కార్డు లేని రైతుల కోసం నేటి నుంచి గ్రామాల్లో ప్రత్యేక సభలు నిర్వహిస్తున్నట్లు ఏవో ప్రసాదరాజు తెలిపారు. పెనుబల్లిలో బుధవారం రైతువేదికలో రేషన్‌కార్డు లేకపోవడంతో రుణమాఫీకి అనర్హులుగా ఉన్న రైతుల నుంచి ఆధార్‌కార్డు సేకరించి కుటుంబ సభ్యులతో ఫొటో దిగి సంబంధించిన వివరాలు ధ్రువపత్రం, ఆన్‌లైన్‌లో పొందుపర్చడం జరుగుతుందని ఆయన అన్నారు. నేటి నుంచి వచ్చే నెల 11 వరకు ఈ గ్రామసభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

విద్యావలంటీర్‌కు డొనేషన్ అందజేసిన దాతలు

బోనకల్లు, ఆగస్టు 28: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడాదికాలంగా బయాలజీ ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల పదోతరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యావలంటీర్ వేతనం విషయాన్ని హైస్కూల్ కమిటీ చైర్మన్ గుగులోతు నాగేశ్వరరావు.. స్థానిక జడ్పీటీసీ బాణోతు కొండా, సీపీఎం నాయకుడు తెల్లాకుల శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి పదోతరగతి విద్యార్థులకు బయోలజీ బోధించేందుకు బాణోతు త్రివేణి విద్యావలంటీర్‌ను ఏర్పాటుచేశారు. బుధవారం ఆమెకు హైస్కూల్ ఆవరణలో దాతలు రూ.8 వేల డొనేషన్‌ను అందజేశారు. హెచ్ఎం గోపీచంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మీతిరుపతమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

బోనకల్లు, ఆగస్టు 28: మండల కేంద్రంలోని ముత్యాలమ్మ దేవాలయం పక్కన శ్రీలక్ష్మీ తిరుపతమ్మ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

బోనకల్లు, ఆగస్టు 28: గుర్తుతెలియని రైలు నుంచి జారిపడి ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన మోటమర్రి రైల్వేస్టేషన్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. మోటమర్రి రైల్వేస్టేషన్ సమీపంలోని 520/9వ కి.మీ వద్ద సుమారు 45 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి ర